నల్లగొండ ప్రధాన దవాఖానలో ఆరోగ్యశ్రీ సేవలు పెంచాలి

- వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్‌లో పనిచేస్తే చర్యలు
- వివిధ విభాగాల అధిపతుల సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి

ప్రభుత్వ దవాఖానలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నీలగిరి,జూలై 3 : నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు వీలైనన్ని మరిన్ని సేవలు అందించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆసుపత్రి వైద్యులకు సూచించారు. బుధవారం ఆయన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వివిధ విభాగాల అధిపతులతో ఆసుపత్రి పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన దవాఖానలో ఆరోగ్యశ్రీ కింద సేవలను పెంచి అన్ని రకాల రోగులను అందులో చేర్చాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో మాదిరిగానే రోగులకు చికిత్స అందించాలని అవసరమైతే వారికి సాయం కోసం ఇద్దరితో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రికి పంపించకూడదని, అలా పంపితే సంబంధిత డాక్టర్, హెడ్ ఆఫ్ ది డిపార్టెట్‌మెంట్ చర్య తీసుకుంటామని హెచ్చరించారు. డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ఏదైనా ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తే ఆ డాక్టర్‌తోపాటు ఆయా ప్రైవేట్ ఆస్పత్రిపై సైతం చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అటెండెన్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. ఆయా విభాగాల వారీగా అధిపతులతో పనితీరును, సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ సమస్యలన్నింటిని దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ నిత్యానంద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమారి పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

నల్లగొండ : ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజన వసతి కల్పించాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో బుధవారం అన్ని సంక్షేమ హాస్టళ్ల వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ, మోడల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. హాస్టళ్ల అధికారులకు తల్లికి ఉన్నంత ఓర్పు ఉండాలన్నారు. కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని, ఎక్కడ తాగునీటి కలుషితం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వంట సామగ్రి సరఫరా చేస్తున్నది ? లేనిది చూడాలని, అన్ని హాస్టళ్లలో నిర్దేశించిన ప్రకారం సీట్లు భర్తీ చేయాలన్నారు. ఎక్కడైనా హాస్టల్ సీట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హాస్టళ్ల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, భోజనం విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని, హాస్టళ్లలో ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే తక్షణమే చేయించాలని, సాధ్యం కానివి జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ ఏడాది పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 10 జీపీఏ సాధించే విధంగా తీర్చిదిద్దాల్సి బాధ్యత ఉపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై ఉందన్నారు. అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ఇన్‌చార్జి అధికారులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్‌రావు, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఈఓ భిక్షపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నోట్ పుస్తకాలు అందిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

మిర్యాలగూడ, జూలై 3: వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవీక్లబ్ సభ్యులు వాసవీ మాత పూజ, గోపూజ నిర్వహించి పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, చిరు వ్యాపారస్తులకు తోపుడుబండ్లు, గొడుగులు, మాస్కులు అందజేశారు. బస్టాండ్ వద్ద చలివేంద్రం, అన్నదానం కార్యక్రమంతో ట్రాఫిక్ పోలీసులచే మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాలకు క్లబ్ సభ్యులు తెడ్ల జవహర్‌బాబు, మిరియాల శత్రయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రేపాల శ్రీనివాస్, గుండా మల్లయ్య, గొనుగుంటల జనార్దన్, నీలా ఆనంద్, లకుమారపు రమేశ్, పాండురంగయ్య, గుండా నాగరాజు, మంచుకొండ శ్రీనివాస్, పాంపాటి రామలింగయ్య, రమేశ్, రవి, వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండ్లోరిగూడెంలో రేషన్ దుకాణం ప్రారంభం

మునుగోడు, జూలై 3 : మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో ఇటీవల మంజూరైన నూతన రేషన్ షాపును తాసీల్దార్ నరేందర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ సకాలంలో లబ్ధిదారులు రేషన్ పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ నెలపట్ల నరేశ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్, డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు ఉడుత సైదులు, జంగిలి నాగరాజు, వనం యాదయ్య,సుదర్శన్, బండారు మల్లేష్, సింగం నర్సింహ, బొల్లం మహేశ్, కట్టకుంట్ల నరేశ్, నవీన్, వరకాల సైదుల పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయం వద్ద వస్తువుల విక్రయానికి వేలం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

చిట్యాల, జూలై 3 : మండలంలోని వెలిమినేడు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయలు, పూజ సామగ్రి, లడ్డూ, పులిహోర విక్రయించే దుకాణాలు, కొబ్బరి చిప్పలు సేకరించడానికి బుధవారం వేలం నిర్వ హించారు. రూ.7.11 లక్షలకు బచ్చుబాల ప్ర భు హక్కులను పొందినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు వేలం నిర్వహించిన ఎక్కువ వేలం ధర రాకపోవడంతో ప్రభుకు హక్కులు ఇచ్చినట్లు ఆయన వివరించారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ మహేంద్రకుమార్, పరిశీలకురాలు ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

దేవరకొండ ఆస్పత్రిని వంద పడకలకు పెంచాలి : ఐద్వా

చందంపేట(దేవరకొండ), జూలై 3 : పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా దేవరకొండ ప్రభుత్వాస్పత్రిని వంద పడకలకు పెంచాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.దేవరకొండ ప్రాంతంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. ప్రభుత్వాస్పత్రికి రోగులు పెద్ద సంఖ్యలో వస్తున్నందున కలెక్టర్ చొరవ తీసుకొని వంద పడకలను కేటాయించడంతో పాటు డయాలసిస్ సౌకార్యలను పెంచాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755
ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది
★ యానల స్వరూపరాణి W/o సత్యనారాయణరెడ్డి, ఇ.నెం. 6-7-184, శివాజినగర్, నల్లగొండ (Town) & (Dist.) నివాసికి చెందిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ (No. 1266/1995) నల్లగొండ నుండి కంచనపల్లికి ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర: సెల్: 9666323319.
NT-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | యాదగిరిగుట్ట : 9182777636

రాజకీయాల్లో విలువలు పెంపొందించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం
- ప్రజాప్రతినిధులకు సన్మానం

నార్కట్‌పల్లి : ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జూలై 3 : విలువలతో కూడిన రాజకీయాలు చేసినప్పుడే ప్రజల మన్నలు పొందుతారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సేవ చేసేందుకు అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీతో పాటు ఎంపీటీసీల సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం మండలంలోని 96 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు, ఎంపీఓ సన్ని అబ్రహం, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంపీటీసీలు మాదయాదగిరి, హరికృష్ణ, నాగలక్ష్మి, పద్మ, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, మహాలక్ష్మి, జ్యోతి, బీరెల్లి రాజ్యలక్ష్మి,నలమాద వీరమ్మ, అధికారులు పాల్గొన్నారు.

- నార్కట్‌పల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గౌడ సంఘం భవనం ప్రారంభం

స్థానిక పట్టణ కేంద్రంలో గౌడ సంఘం భవనాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ప్రారంభించారు. గౌడసంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ప్రజాసేవ చేయడం సంతోషకరం

నల్లగొండ రూరల్ : ఐదేండ్లుగా ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేయడం సంతోషకరమని ఎంపీడీఓ ఎస్.వెంకట్‌రెడ్డి అన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో ఎంపీడీఓ కార్యాలయంలో వారిని సన్మానించారు. వారికి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీపీ మనిమద్దె సుమన్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ జిల్లాపల్లి పరమేశ్, ఏపీఎం వినోద, ఏపీఓ స్ఫూర్తి పాల్గొన్నారు.

- శాలిగౌరారం :మండల పరిషత్ కార్యాలయంలో మండల జడ్పీటీసీ, ఎంపీటీసీని సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జడ్పీటీసీ ఎర్ర రణీల ఎంపీడీఓ సుందరయ్య, ఎంపీటీసీలు జోగు సైదమ్మ, నోముల జనార్దన్, కొత్త శంకర్‌రెడ్డి, యానాల లింగారెడ్డి ఉన్నారు.
- అడవిదేవులపల్లి : పదవీకాలం ముగిసిన ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జడ్పీటీసీ సేవ్యానాయక్, వైస్ ఎంపీపీ కురాకూల మల్లీశ్వరి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబుజానితో పాటు ఎంపీటీసీలను అధికారులను ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కరుణాకర్‌రావు, ఎంఈఓ బాలాజీనాయక్, ఎంపీఓ మోసిన్‌బిన్‌అహ్మద్, మండల వైద్యాధికారి ఉపేందర్, అమీర్‌అలీ, వెంకట్‌రెడ్డి, సూర్యానాయక్, చిన్ని నాయక్ పాల్గొన్నారు.

పదవిలో లేకున్నా.. ప్రజల వెంటే ఉంటా

- జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి : పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలు పరిష్కరించడమే ,ప్రజల మధ్యనే ఉంటానని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవి కాలం ముగియడంతో ఏర్పాటు చేసిన సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పదేండ్లుగా ఎంపీపీగా, జడ్పీటీసీ మండల ప్రజలకు సేవ చేసే అదృష్టం వచ్చిందన్నారు. అనంతరం జడ్పీటీసీ,ఎంపీటీసీలను ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు.కార్యక్రమంలోఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్, ముత్తినేని శ్యాంసుందర్, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, ఎంఈఓ అరుంధతి పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు

శాలిగౌరారంలో ప్రజాప్రతినిధులకు సన్మానం

తిప్పర్తి: జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు

అడవిదేవులపల్లి : ఎంపీపీ బాలాజీనాయక్‌ను సన్మానిస్తున్న అధికారులు

పంటల నమోదును పకడ్బందీగా చేపట్టాలి : డీఏఓ

మాడ్గులపల్లి: కుక్కడంలో పంటల నమోదును పరిశీలిస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

మాడ్గులపల్లి, జూలై 3: గ్రామాల్లో రైతులు సాగు చేసే పంటల నమోదు వివరాలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు.మండలంలోని కుక్కడం గ్రామంలో బుధవారం రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆయన వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ల పరిధిలోని ఏఈఓలు సర్వే నెంబర్ల వారీగా పంటల నమోదును చేపట్టాలన్నారు. రైతులు సాగు చేసే పంటలపై వ్యవసాయాధికారులు సలహాలు, సూచనలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఏఈఓ పార్వతి పాల్గొన్నారు.

- వేములపల్లి : మండల కేంద్రంలోని పీఏసీ ఎస్ కేంద్రాన్ని డీఏఓ శవణ్‌కుమార్ సందర్శించి ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓలు రుషేంద్ర మణి, సైదానాయక్, సీఈఓ రవీందర్ రావు పాల్గొన్నారు.

విద్యార్థినులు చట్టాలపై అవగాహన ఉండాలి

- జిల్లా మహిళా సంక్షేమ అధికారి సక్కుబాయి

సమావేశంలో మాట్లాడుతున్న సక్కుబాయి

దేవరకొండ రూరల్, జూలై 3 : విద్యార్థినులు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా మహిళ సంక్షేమ అధికారి సక్కుబాయి అన్నారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థినులకు చట్టాలపై, 'బేటీ బచావో బేటీ పడవో' పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల రక్షణ చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతో తమ సమస్యలను తామే పరిష్కరించవచ్చునన్నారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి సీడీపీఓ ఉదయశ్రీ, ఏసీడీపీఓ సరళ, అదనపు జిల్లా మహిళ సంక్షేమ అధికారి వేణు, డీసీపీఓ గణేశ్, డీహెచ్‌ఈడబ్ల్యూ రెబ్కా, సునీత శ్రీదేవి పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు, బీసీ సంఘం నాయకులు

స్పాజ్ ఆప్షన్‌ను దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

రామగిరి, జూలై 3: ఉపాధ్యాయుల బదిలీల్లో స్పాజ్‌ను దుర్వినియోగం చేసిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య సంఘటిత కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేయించుకున్నారని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన వారి వివరాలతో రాత పూర్వకంగా డీఈఓకు ఫిర్యాదు చేసిన ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకొని బదిలీని రద్దు చేయాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, పి.వెంకులు, ఖుర్షీద్‌మీయా, నలపరాజు వెంకన్న, బీసీ సంఘం నాయకులు మిర్యాల యాదగిరి, దుడుకు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'టీజీపీఎస్‌సీ ముట్టడి విజయవంతం చేయాలి'


మాట్లాడుతున్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్‌నాయక్

రామగిరి, జూలై 3: నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఓయూ జేఏసీ పిలుపు మేరకు టీజీపీఎస్‌సీ ముట్టడికి నిరుద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్‌నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగులను కలిసి ముట్టడికి తరలివాలని పిలుపునిచ్చారు. గ్రూప్-2లో పోస్టుల సంఖ్య పెంచాలని, డీఎస్‌సీ వాయిదా వేసి మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సచిన్‌నాయక్, దేవదాస్, గణేశ్, పాల్గొన్నారు.

నేడు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జూలై 3 : కనగల్ మండలం రామచంద్రపురం గ్రామ సమీపంలో 400 కేవీ టవర్ లైన్ పనుల నిమిత్తం గురువారం నుంచి ఈనెల 7 వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. తిరిగి సాయం త్రం 5 గంటల తర్వాత త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా యథావిధిగా సరఫరా చేయనున్నట్లు వివరించారు.

10 మంది జూదరుల అరెస్ట్

నీలగిరి,జూలై 3 : నల్లగొండ పట్టణ శివారులోని మహిళా ప్రాంగణం బయట పేకాట ఆడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు నల్లగొండ వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వారివద్ద నుంచి ఐదు ద్విచక్రవాహనాలు, పది సెల్‌ఫోన్‌లతో పాటు రూ. 43,041 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నకిరేకల్, జూలై 3 : నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని, స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ గురువారం నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్, ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజన్‌కుమార్ పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణంలో బుధవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశ విద్యా రంగాన్ని మోదీ అబాసుపాలు చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో రవీందర్, మాదవంశీ, అబ్బగోని శివ, సాయి, చందు, నవీన్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: నేటి విద్యాసంస్థల బంద్ సంబంధించిన పోస్టర్ మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్, మండలాధ్యక్షుడు ఎన్.చరణ్, సిద్దు, ఇద్దిరాములు, రాకేశ్, శాంతి, గణేశ్, ఆంజనేయులు, మంజుల, మౌనిక పాల్గొన్నారు.

దేవరకొండ రూరల్ : కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

దేవరకొండ రూరల్, జూలై 3 : లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో మండలంలోని కొండభీమనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12 మందికి కంటి ఆపరేషన్ చేయాలని మిగిలిన వారికి మందులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, ట్రెజరర్ చిలుకూరి నిరంజన్, జోన్ చైర్మన్ వనం భిక్షమయ్య, గాజుల రాజేశ్, శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

త్రిపురారం, జూలై 3: గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. బుధవారం మండలంలోని వస్తంతండాలో రూ.20లక్షలో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వంతోపాటు గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, సమిష్టి కృషితోనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీలు బహు నూతల రమాదేవీనరేందర్, ధనావత్ రవి, ఏఈ వెంకట్ రెడ్డి, ప్రత్యేకాధికారి శశికళ, గోపగాని మాధవి, అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, బిట్టు రవి కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ భారతి

రైతుల అభిప్రాయం మేరకు రైతుబంధు : డీసీఓ కిరణ్‌కుమార్

త్రిపురారం: పెద్దదేవులపల్లిలో మాట్లాడుతున్న డీసీఓ కిరణ్‌కుమార్

పెద్దవూర : పీఏసీఎస్‌లో అభిప్రాయాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు

త్రిపురారం, జూలై 3: రైతుల అభిప్రాయం మేరకే ప్రభుత్వం రైతు బంధు అమలు చేయనున్నట్లు జిల్లా ప్రాథమిక సహకార అధికారి ఆర్.కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట గ్రామాల సహకార సంఘాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రైతులు తెలిపిన అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పలువురు రైతులు పది ఎకరాల లోపు వారికి మాత్రమే రైతుబంధు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులకు, ఎక్కువ భూమి ఉన్నవారికి రైతుబంధు ఇవ్వవద్దన్నారు. కార్యక్రమాల్లో అసిస్టెంట్ రిజిస్టర్ మురళీచారి, వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, చైర్మన్ భాస్కర్, గట్టు యాదగిరి, బాచి, కలగాని శ్రవణ్, ఏఓ పార్వతీచౌహాన్ పాల్గొన్నారు.

- పెద్దవూర : మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక మహజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి రైతు భరోసాకు సంబంధించి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమకు రుణ మాఫీ కావడం లేదంటూ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి కొందరు 10 ఎకరాలలోపు వరకు భూమి ఉన్